పీఎస్‌ని తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నర్సీపట్నం డీఎస్పీ మోహన్ తెలిపారు. మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా మహిళలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని తెలిపారు. వీటిపై మహిళా పోలీసులతో గ్రామాల్లో అవగాహన కల్పించడంతోపాటు ఇలా మోసపోయిన వారిని గుర్తించాలని అదేశా లిచ్చామన్నారు. అంతేకాకుండా మండలంలో ఎక్కడైనా ఈవిటీజింగ్ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలుపవలెనని వారు పేర్లు గోప్యంగా ఉంచి నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ దామోదర్ నాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల మత్తులో పడొద్దు: సీఐ జి.అప్పన్న

విశాలాంధ్ర - పాయకరావుపేట: విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ జి.అప్పన్న తెలిపారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఈదటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల మత్తులో పడితే ఆరోగ్యంతో పాటు, భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

40 లీటర్ల నాటుసారాతో పట్టుబడ్డ మహిళ

విశాలాంధ్ర - చోడవరం: స్థానిక ఐ.టి.ఐ కాలనీ వద్ద బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 40 లీటర్ల నాటు సారాతో జలగడుగల దుర్గ అనే మహిళను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కెవి పాపునాయుడు తెలియజేశారు. సారాతో మహిళను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం చోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో కె.వి.పాపు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై ఎం.శేఖరం, కానిస్టేబుల్స్ రాధా, అప్పలనాయుడు, భీమ, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ ఢీ: అయ్యప్ప భక్తుడు మృతి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని దేవవరం పంచాయతీ వడ్డీ మెట్ట జాతీయ రహదారిపై వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో అయ్యప్ప భక్తుడు మృతి చెందాడు. నక్కపల్లి సిఐ కె.కుమార్ స్వామి అందించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి పీరుమల చంటి (75) తను పనిచేసిన కూలీ డబ్బులు కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో యజమాని వద్ద ఆదివారం ఉదయం తీసుకొని ఏపీ 39 హెచ్ ఎక్స్ 7980 (టీవీఎస్ ఎక్సెల్) బండిపై తన గ్రామానికి వస్తుండగా అదే మార్గంలో వెనుక నుండి వస్తున్న వ్యాను అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంటి అక్కడికక్కడ మృతి చెందినట్లు కుమారుడు హరి ఇచ్చిన ఫిర్యాదుఅళి పేర్కొన్నారని తెలిపారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ కుమారస్వామి తెలిపారు.

వేమగిరిలో ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని వేమగిరి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వరంలో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. 35 పశువులకు గర్భకోశ వ్యాధులకు, 14 పశు వులకు చూడి పరీక్షలు, 30 పెయ్యలకు నట్టల నివారణ మందులు, 32 పశు వులకు సాధారణ చికిత్స అందించినట్టు లింగరాజుపాలెం పశు వైద్యాధికారి డా. కె.భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఏరియా పశువైద్య శాల నక్కపల్లి సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వీర్రాజు మాట్లాడుతూ దూడ పెయ్యల మరణాలు అరికట్టే పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం 50 మంది రైతులకు మినరల్ మిక్చర్ పాకెట్లు, లివర్ టానిక్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిన అబ్బాయి దొర గారు,మాజీ సర్పంచ్ పోతు రంగారావు, పశు వైద్యాధికారులు డాక్టర్ పి.భాను బాబు, డా.డి.వంశీ కృష్ణ యాదవ్, డా.ఎస్.సౌజన్య, వీఎల్ఓ ఎం.వెలంగిరాజు, పశు సంవర్ధక సహాయలు ఎం.అవని కుమారి, గోపాలమిత్ర పులి ప్రసాదరావు, ఎస్.ప్రసాదరావు పాల్గొన్నారు.

పోతనపూడి, వీరవల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం పోతనపూడి, వీరవల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందు వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు పంటలను క్షేత్ర సందర్శన చేసి తర్వాత రైతులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకంపై అవాహన కల్పించారు. రబీ సీజన్‌లో రైతులు పండించే వివిధ పంటలకు తప్పనిసరిగా పంటలబీమా చేసుకోవాలన్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట నష్టం జరిగినప్పుడు బీమా కంపెనీ నుండి

రైతులకు తగిన పరిహారం అందుతుందని, కావున రైతులు అపరాలకు పంటలకు ఒక ఎకరానికి 300 రూపాయల చొప్పున ఈ నెల 15లోపు, రెండవ పంట వరికి ఒక ఎకరానికి రూ.640 చొప్పున 31వ తేదీ లోపు ఆధార్ కార్డు, 1బి, బ్యాంక్ బుక్, సాగుదృవీకరణ పత్రం తీసుకొని దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రాన్ని లేదా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంటల బీమా ప్రీమియంను చెల్లించుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో పోతనపూడి సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, టి.గౌరినాయుడు, బి.మేఘమాల, ఇరుగ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై నిరంతరం పర్యవేక్షణ

- కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఉపాధి పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. బుధవారం అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీఓలు, ఏపీడీలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని, ఉదయం 6:30 గంటలకు ఉపాధి హామీ సిబ్బంది, ఎపిఓలు, ఈసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫీల్డ్ అసిస్టెంట్లతో పనిచేయించాలన్నారు. ఏపీడీలు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను మానిటర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ కింద సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనులు పూర్తి చేయాలని, మండలాల వారిగా లక్ష్యాలను నిర్దేశించి పనులు చేపట్టాలన్నారు. సీసీ డ్రైన్స్‌కి సంబంధించి టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేసేలా వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో మంజూరైన పనుల గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను ప్రతి గ్రామంలోనూ చేపట్టాలని, పాయకరావుపేట, నక్కపల్లి మండలాలు ఉపాధి హామీ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయని, ఆయా మండలాల్లో ఉపాధి పనుల్లో సరైన పురోగతి కనిపించడం లేదని, ఇదే విధంగా కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి పూర్ణిమ దేవి, పంచాయతీ అధికారి శిరీష రాణి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎస్ఈవిఆర్‌కె వీరన్ నాయుడు, పిడి హౌసింగ్ వై.శ్రీనివాస్, డిఎఫ్ఓ జి.లక్ష్మణ్, సర్వ శిక్ష అభియాన్ ఈ.ఈ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు డ్రోన్ల సహాయంతో చెక్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు, డ్రోన్లతో చెక్ పెట్టాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి డ్రోన్లు ఆపరేటింగు కోసం ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయించారు. వారికి డ్రోన్లు ఆపరేటింగ్‌పై ప్రత్యేక శిక్షణ, మెళకువలు నేర్పించి బుధవారం ఎస్పీ కార్యాలయంలో డ్రోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి రవాణా జరుగు దారులను గుర్తించుటకు, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను డ్రోన్ ద్వారా గుర్తించి తదుపరి ప్రణాళికను సిద్ధం చేయుటకు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించుటకు, పండగ బందోబస్తు ఇతర బందోబస్తుల్లో ఎంతోగాను డ్రోన్లు ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియంత్రణకు, బస్టాండ్, రైల్వే స్టేషన్ రద్దీగా ఉండే ప్రదేశాలలో డ్రోన్లు ద్వారా నిఘా చేయుటకు ఎంతో దోహదపడ తాయన్నారు. ప్రముఖుల బందోబస్తు, అధికంగా జనం గుమిగూడే కార్యక్రమాలలో కూడా నేరస్తులపై నిఘా వేయవచ్చన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. అంతేకాకుండా ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం పేకాట ఆడటం, గంజాయి సేవించడం, అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు, వ్యక్తులను బెదిరించడం, చోరీలకు పాల్పడటం, చైన్ స్నాచింగ్ చేసి పరారవ్వడం ఇలా నేరాలకు పాల్పడేవారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. ఈ కార్యకమంలో సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి పాల్గొన్నారు.

కొర్లయ్యపేట క్రైస్ట్ చర్చిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్మాన్ పేట పంచాయతీ, కొర్లయ్యపేట గ్రామంలోని క్రైస్ట్ చర్చిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. సంఘం యూత్ సభ్యులు క్రీస్తు జన్మదిన యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ గీతాలను ఆలపించారు. సంఘం యూత్ ఆలపించిన క్రీస్తు యొక్క మధుర గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఏసు ప్రభువును కీర్తిస్తూ విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు జన్మదినం, క్రీస్తు యొక్క ప్రాముఖ్యతను బ్రదర్ జాన్ బాబు, బ్రదర్ దాసుబాబు, పాస్టర్ సమర్పణరావు వాక్య సందేశాన్ని అందించారు. సంఘం పెద్దలు, యూత్ సభ్యులు, సంఘం విశ్వాసులు అందరూ కలిసి క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాణి, ప్రమీల, ఏసురత్నం, కొర్లయ్యపేట సంఘం పెద్దలు, సంఘం యూత్ సభ్యులు, సంఘం విశ్వాసులు, పెద్దూరు, పాల్మాన్ పేట, వేమవరం గ్రామ సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.

కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిసిన ప్రగడ

విశాలాంధ్ర - మునగపాక: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని మర్యాదపూర్వకంగా కలిశారు. అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డు పనులు త్వరగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి దాడి ముసిలి నాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు పాల్గొన్నారు.

ప్రతిభ కప్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభ విద్యాలయంలో బుధవారం 10వ ప్రతిభ కప్ బాస్కెట్ బాల్ టోర్న మెంట్‌ను ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ పిన్నింటి రమణ, విశాఖపట్నం జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి.భూషణ్‌రావు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రతిభ కప్ బాస్కెట్ బాల్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ పిన్నింటి రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దృఢ సంకల్పాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయిలో నిలబడడానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ అదిరెడ్డి రమణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ప్రతిభను వెతికి తీయడానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ టోర్నమెంట్ 5వ తేదీన కూడా జరుగుతుందని, ఈ పోటీలలో 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు విన్నర్స్‌కి 20 వేలు, రన్నర్స్ కి 10 వేలు క్యాష్ ప్రైజ్ అందజేస్తున్నట్లు ఆదిరెడ్డి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ భూషణరావు, ప్రతిభ విద్యాలయం డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ, ప్రిన్సిపాల్ కనకమహాలక్ష్మి, ఆదిరెడ్డి శ్రీ విష్ణు తేజ, పలువురు పీడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

100 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - అనకాపల్లి: మండలంలోని ఊడేరు జంక్షన్ వద్ద 100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని నాలుగో వ్యక్తి పరారీలో ఉన్నట్లు డి.ఎస్.పి శ్రావణి తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు. ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు అనకాపల్లి రూరల్ పోలీసులు మండలంలో పూడేరు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చోడవరం వైపు నుండి ఒక తెలుపు రంగు గల ఏపి 39బి 3334 నెంబర్ 3 కారు అనకాపల్లి వైపుగా వస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ వారిని చూసి కొంత దూరంలో కారును ఆపి వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నించుచుండగా ఇంతలో రూరల్ ఎస్సై వారి సిబ్బంది కారుని చుట్టుముట్టి ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకోగా ఒక వ్యక్తి తప్పించుకొని పారిపోయాడన్నారు. అంతట సదరు కారును తనిఖీ చేయగా కారు వెనుక సీట్ 5 గోనెసంచుల మూటలు ఉన్నాయని, 5 గోనె సంచులను విప్పి చూడగా అందులో మొత్తం 50 పాకెట్స్, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 2 కేజీలు చొప్పున మొత్తం 100 కేజీల గంజాయి ఉందని తెలిపారు. పరారీ ముద్దాయి గతంలో గంజాయి కేసులో జైలుకి వెళ్లినప్పుడు ఏ-4 ముద్దాయి అయిన ఉల్లి కొండబాబుతో పరిచయం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి ఏ-1 ముద్దాయి ముద్దాయిలు చెడు వ్యసనాలు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. అప్పటి నుండి ముద్దాయిలు ఒరిస్సా నుండి ఏ బి4 ముద్దాయి ఉల్లి కొండ బాబు ద్వారా గంజాయిని ఏజెన్సీ ప్రాంతం జి.మాడుగుల మండలం ద్వారా తీసుకువస్తూ అనకాపల్లి వైజాగ్ హైవే ప్రాంతాల్లో బయట రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఏ-1 ముద్దాయి అమ్ముతారన్నారు. ఆ విధంగా తీసుకు వెళ్తూ పట్టుబడినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: డీఎస్పీ శ్రావణి

విశాలాంధ్ర - కశింకోట: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు అనకాపల్లి డి.ఎస్.పి ఎం.శ్రావణి అన్నారు. రోడ్డు రవాణా, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి జాతీయ రహదారిపై ఉన్న జంక్షన్‌లను పరిశీలించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ట్రాఫిక్ సూచనలు, స్టాఫ్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే జాతీయ రహదారిని అనుకొని ఉన్న ప్రధాన గ్రామాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. మండలంలోని నూతన గుంటపాలెం, నరసింగ బిల్లి, చింతలపాలెం, గొబ్బూరు, గొబ్బూరు పాలెం, తాళ్లపాలెం, పరవాడపాలెం, జమాదులు పాలెం, బయ్యవరం, కసింకోట జంక్షన్‌లను ఆమె పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలుపై పలు సూచనలు చేశారు. ఈమె వెంట కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, ఎంబీఐ ప్రకాష్, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి చంద్రశేఖర్ దేవ్

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని చంటి పిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక పేకాల అధికారి డాక్టర్ కె.చంద్రశేఖర్ దేవ్ పరిశీలించారు. మండలం లోని పెద గుమ్ములూరు, కొరప్రోలు సబ్ సెంటర్లో టీకాల కార్యక్రమాలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో పాటు చంటి పిల్లలకు సకాలంలో టీకాలు వేయడం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక వైద్య సిబ్బంది సూచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పి. శివరామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జయమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఆదినారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం తహశీల్దార్ వరహాలు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఠాగూర్ ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: గనిశెట్టి

విశాలాంధ్ర - పరవాడ: ఫార్మాసిటీలోని ఠాగూర్ ల్యాబొరేటరీస్ పరిశ్రమలో గత నెల 26న గ్యాస్ లీకైన ఘటనలో ఇద్దరు మృతికి, 30 మంది అస్వస్థతకు గురవడానికి కారణమైన యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విష వాయువులు లీకై ప్రమాదం జరిగితే ప్రమాదానికి గల కారణాలను యాజమాన్యం తెలపకుండా గోప్యంగా ఉంచిందని గనిశెట్టి మండిపడ్డారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పిసిబి అధికారుల రెగ్యులర్ పర్యవేక్షణ లేకపోవడమేనని, అనుమతుల్లేని మందులు ఉత్పత్తికి కారణం అవుతుందని గనిశెట్టి మండిపడ్డారు. పరిశ్రమలో ప్రమాదాల విశ్లేషణ, రిస్క్ మేనేజ్మెంట్‌కి ఏర్పాట్లు ఇవేవీ లేవన్నారు. లామి వుడెన్ తయారీపై అధ్యయనం చేయడం గాని, ప్రాంగణంలో సేఫ్టీ రిలీఫ్ వాల్స్ గానీ లేవన్నారు. అలాగే రియాక్టర్లకు స్క్రబ్బింగ్ సిస్టం, రబ్బర్ డిస్కుల ఆనవాళ్లు లేనే లేవన్నారు. వాయువులు విడుదలైనప్పుడు డిటెక్టర్లు అలారం సిస్టం కూడా లేకపోవడం దుర్మార్గం అన్నారు. పైగా ఈ లోపాలన్నీ ఉన్నప్పటికీ యాజమాన్యం గోప్యంగా ఉంచి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ప్రమాద ఘటనను తెలుసుకోవాల్సిన కార్మిక శాఖ మంత్రి కూడా ఘటన స్థలానికి రాకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఫార్మాసిటీలో ఇలాంటి ప్రమాదాలకు కారణమైన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా గనిశెట్టి డిమాండ్ చేశారు.

సభ్యత్వ నమోదులో ప్రత్యేక స్థానంలో నిలవాలి

రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్

విశాలంధ్ర - అచ్యుతాపురం: సభ్యత్వ నమోదులో యలమంచిలి నియోజక వర్గం ప్రత్యేక స్థానంలో నిలవాలని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని చీమాలపల్లి గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మామిడి శివ అప్పారావు అధ్యక్షతన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మన్ ప్రగడ, నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం హాజరయ్యారు. ప్రగడ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తుందని, టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందన్నారు. కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు ఎవరు నిరుత్సాహం పడవద్దని, త్వరలోనే

అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనపరెడ్డి నర్సింగరావు, యూనిట్ ఇన్‌చార్జ్ పెయ్యల గిరి, గుర్రాల శివ, ఆవ సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మజ్జి అప్పలరాజు, ఉపసర్పంచ్ గుర్రాల వరహాలమ్మ, నాగిరెడ్డి ఆదిలక్ష్మి, కర్రీ ఆదినాయుడు పాల్గొన్నారు.

గిడుతూరు - మల్లవరం రోడ్డు పనులు అడ్డగింత

విశాలాంధ్ర - మాకవరపాలెం: గిడుతూరు నుండి మల్లవరం పోవు మధ్యలో రోడ్డు పనులను గిడుతూరుకు చెందిన రైతులు అడ్డుకున్నారు. మండలంలోని గిడుతూరు-మల్లవరం వెళ్ళే రోడ్డును గతంలో నూతనంగా నిర్మించారు. ఈ మధ్యలో 200 మీటర్ల రోడ్డు స్థలానికి ముగ్గురు రైతులకు పరిహారం ఇవ్వకపోవడంతో తారు రోడ్డు వేయకుండా అడ్డుకోవడంతో పనులు నిలిపి వేశారు. మరలా ఈ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించడంతో స్థల యజమాని అయిన పూసపాటి సూర్యనారాయణరాజు అడ్డగించారు. తనతోపాటు మిగిలిన రైతులకు పరిహారం ఇచ్చాకే పనులు చేయాలని కాంట్రాక్టరుకు స్పష్టం చేశారు. గతంలో కూడా పనులు చేస్తుంగా అడ్డుకున్నామని రైతులు తెలిపారు.

ఘనంగా హెల్త్ అధికారి పదవి విరమణ

విశాలాంధ్ర-మాకవరపాలెం: పదవీ విరమణ చేసిన కమ్యూనిటీ హెల్త్ అధికారి అనురాధకు ఘన వీడ్కోలు పలికారు. మాకవరపాలెం పిహెచ్సీలో గత ఏడాదిగా సిహెచ్ఓ గా పనిచేస్తున్న అనురాధ పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆమె దంపతులను వైద్యాధికారులు శ్రీవిద్య, సీతారామలక్ష్మి, పిహెచ్సీ సిబ్బంది సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీవిద్య మాట్లాడుతూ అనురాధ చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఫిషరింగ్ అధికారులు ఉదాసీనతపై పలువురు ఆగ్రహం

వ్యాన్ పట్టుకున్నారు... వదిలి పెట్టెసారు...

విశాలాంధ్ర-దేవరాపల్లి: అక్రమ చేపలు పెంపకం దార్లు పట్ల ఫిషరింగ్ అధికారులు ఉదాసీనతకు వందనం తెలియజేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న తెలిపారు. బుధవారం అయిన ఓ ప్రకటన విడుదల ద్వారా తెలియజేశారు. మంగళవారం తారువా గ్రామంలోని చేపలు పెంపకానికి వ్యర్ధపదార్ధాలు తరలిస్తున్న బొలోరా వ్యాన్ స్వయంగా తానే పట్టుకోని ఫిషరింగ్ అధికారులకు అప్పగించడం జరిందని, ఇందులో ఉన్న వ్యర్థాలను గోయ్యి తీసి పూడ్చి పెట్టెసి 5000/ రూపాయలు జరీనామా విధివచి బొలేరో వ్యాన్ ను ఎటువంటి కేసు లేకుండా వదిలి పెట్టి చేపలు పెంపకం దార్లు పట్ల ఫిషరింగ్ అదికారులు తమ దైవ భక్తినీ చాటుకున్నారన్నారు. ఇప్పటి వరకు దేవరాపల్లి మండల చరిత్రలో వ్యర్ధ పదార్ధాలతో ఏ వ్యాన్ గాని అటోగాని దొరికినప్పుడు ఖచ్చితంగా కేసు పెట్టి కోర్టుకు పంపించి కోర్టు ద్వారా అనుమతి వచ్చిన తరువాతే వాహనాలు విడిచి పెట్టె వారని, కాని ఇప్పుడు పిసరింగ్ అదికారులకు ఏ స్తాయిలో మామ్ముళ్ళు అందితే ఇటువంటి ఘూతాకాని పూనుకున్నారో అర్ధ మౌతుందని, చీకెన్ పసుమాంసం చనిపోయిన గోర్రెలు మేకలు హొటల్సులో వ్యర్ధపదార్ధాలు తీసుకు వచ్చి విచ్చలవిడిగా చేపలు పెంచుతూ ప్రజలు ప్రాణాలు నాశనం చేస్తున్న అక్రమ చేపలు పెంపకం దార్లు పట్ల అదికారులు ఉదాసీనతకు వందనాలు తెలిజెస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి అదికారులు వలన చేపలు పెంపకం దార్లు మరింత బరితెగింపుకు పూను కుంటరాని రానున్న రోజుల్లో ప్రజలు ప్రాణాలకు గ్యారంటీ లేదని దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ వారికి అన్ని అదారలతో జిల్లా కలెక్టర్ పిసిరింగ్ అదికారులపై పిర్యాదు చేస్తామని వెంకన్న తెలిపారు.

పోలీసులకు పట్టుబడ్డ పరారీ లో ఉన్న గంజాయి నిందితులు

విశాలాంధ్ర-సబ్బవరం: పలు గంజాయి కేసుల్లో పరారీ లో ఉన్న నిందితులు ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడినట్లు స్థానిక సీ.ఐ పిన్నింటి రమణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఇటీవల గొట్టివాడ దగ్గర సోమవారం పట్టుబడ్డ గంజాయి కేసులో ప్రధాన నిందితుడు మజ్జి చంటిబాబు అలియాస్ మళ్ళి చంద్ర పడాల్ అలియాస్ చంటి అలియాస్ మోహన్ బుధవారం విశాఖపట్నం నుండి బస్సులో వస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. అలాగే 2021 లో గుల్లేపల్లి సమీపంలో బొలారో జీప్ లో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కకుండా పరారీ లో ఉన్న మరొక నిందితుడు తెరవాడ కృపాసాగర్ బుధవారం పోలీసులకు లొంగిపోయినట్లు సీఐ తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ, పి. సింహాచలం, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: విద్యాశాఖ అధికారులు తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలను రద్దుచేయాలని కోరుతూ యుటిఎఫ్ నాయకులు అడిషనల్ డైరెక్టర్ రమా జ్యోతి కి బుధవారం విద్యాశాఖ కార్యాలయంలో వారి పోరాట కార్యక్రమ షెడ్యూల్ ను తెలియపరుస్తూ నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనకు ఈ ప్రభుత్వ పాలనకు పెద్దగా తేడా లేదనే విధంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల పాఠశాలల పని వేళలు పెంపు నిర్ణయాన్ని పైలట్ ప్రాజెక్టు కార్యక్రమంగా జిల్లాలో 30 పాఠశాలలో చేపట్టారని, అలాగే ఒక మండలంలో 10 శాతానికి మించి ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదు అనే ఆంక్షలు ఉపాధ్యాయులపై రుద్దుతున్నారని , పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత అనే పేరుతో ఇటీవల రాష్ట్ర ఎస్సీఈఆర్టీ అధికారులు విడుదల చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఉపాధ్యాయులను సెలవు రోజుల్లో కూడా పాఠశాలలకు రమ్మనడం విచిత్రంగా ఉందన్నారు. అలాగే సంక్రాంతి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పాఠశాలల్లో పని చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవక్క విద్యార్థులకు సెలవుల్లో ఏ రకమైన తరగతులు నిర్వహించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ, మళ్లీ అదే విద్యాశాఖ అధికారులు సెలవుల్లో క్లాసులు పెట్టమనడం విచిత్రంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు వారు మరొక 100 రోజులు యాక్షన్ ప్లాన్ విడుదల చేశారని, ఇప్పుడు ఉపాధ్యాయులు ఏ యాక్షన్ ప్లాన్ ని అమలు చేయాలో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే అపార్ అవును డాటీ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేయాలనే పేరుతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆయన వాపోయారు. కాబట్టి రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ అసంబద్ధ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఈ నెల 11వ తారీఖున జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపడతామని, తదుపరి ఈనెల 16వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. అప్పటికి కూడా ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమాన్ని చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి రమా జ్యోతి మాట్లాడుతూ. ఈ నోటీస్ వివరాలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు శ్రీమతి వత్సవాయి శ్రీలక్ష్మి సహఅధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, నాయుడు జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాజునాయుడు ,అనకాపల్లి మండల యుటిఎఫ్ నాయకులు మామిడి బాబురావు, నాతవరపు సతీష్, నారాయణ ,దేవుడు నాయుడు, సీనియర్ నాయకులు కరుణ జ్యోతి, సలీం, రవి, కొమోజు సత్యవేణి, బాయశెట్టి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

భర్ణికాన రాజేష్ పెద్దకర్మ కు హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర-సబ్బవరం: అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, బర్ణికాన సాయినాదరావు చిన్న కుమారుడు కీర్తిశేషులు భర్ణికాన రాజేష్ పెద్దకర్మ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏపి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ నేత గండి రవికుమార్,మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కార్పొరేటర్లు , పలువురు ప్రముఖులు పాల్గొని రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బర్ణికాన సాయినాదరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.అలాగే మండలంలోని ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని క్రీ.శే రాజేష్ కు ఘన నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాస్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, గండి ముత్యాలనాయుడు, బొండా సత్యారావు,రేనుపూడి రమణ, అక్కిరెడ్డి దుర్గి నాయుడు, సీరం అప్పలరాజు, వనం సత్యనారాయణ, పడాల వెంకట రమణ, పోతల శ్రీనివాసరావు, ఆకుల గణేష్, ఈవు అప్పలరాజు,కె. రామకృష్ణ రాజు,పల్లా తాతారావు,పల్లా కృష్ణ,టి. శేఖర్, యడ్లనాయుడు,పలువురు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, యాదవ సంఘం నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సిరిగిరి శెట్టి రాముకు ఘన నివాళులు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మాడుగల ప్రెస్క్లబ్ సీనియర్ పాత్రి కేయులు బుచ్చయ్యపేట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సిరిగిరి శెట్టి రాము సంస్కరణ సభకు నియోజకవర్గ ముఖ్య నేతలు అంతా హాజరై ఘన నివాళులర్పించారు కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు జడ్పిటిసి సభ్యులు దొండ రాంబాబు వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి తో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు పాత్రికేయులందరూ హాజరై రాము చిత్రపటానికి నివాళులర్పించారు.